# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 12 జనవరి , 2026 | పేజీలు :06


## కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి :మేడిపల్లి



వివరాలు మెయిన్‌లో...

## బస్సు డిపోకు
# మంచిరోజులు వచ్చేనా...




ప్రజాపక్షం/నందిపేట్ :నందిపేట్ మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్మించతలపెట్టిన బస్సు డిపోకు మంచిరోజులు రానున్నాయా. దీని గురించి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఇటీవల జరిగిన శాసన సభ సమావేశాలలో ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. వారు సానుకూలంగా స్పందించారు. త్వరలో సర్వే చేయమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే ద్వారా తెలిసింది. 1994లో మండలంలో ఇంటికి ఐదు రూపాయలు వసూలు చేసి 5.39 గుంటల స్తలం కొన్నారు. అప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు శంకుస్థాపన చేసి మరిచిపోయారు. దాదాపు ముప్పై ఏళ్ళు గడిచాయి. పట్టించుకునే వారు కరువయ్యారు. స్తలం చుట్టు ప్రహరీ గోడ ఆర్‌టిసి నిర్మించి వదిలేశారు. కోళ్ళ చెత్త, పిచ్చిమొక్కలు మొలవడంతో పోరాట కమిటి ఇటీవల బంద్ నిర్వహించి నిరసన తెలిపింది. మా స్తలం మాకు ఇవ్వండి లేదా డిపో నిర్మించండి అంటు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆర్మూర్ ఎమ్మెల్యే 12 సార్లు మంత్రిని కలిసినా పలితం కానరాలేదు. పోరాట కమిటిబంద్ వల్ల ప్రభుత్వం స్పందిస్తుందా చూడాలి. ఎమ్మెల్యే పోరాటం ఆగడం లేదు. బస్సులకొరత, హైదరాబాద్ బస్సు నిలిపివేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది ఎదురవుతుంది. ఒకవేళ బస్సు డిపో నిర్మిస్తే పలు గ్రామాలకు సకాలంలో బస్సులు ఉంటాయి. ఇక్కడి నుంచే హైదరాబాద్, భైంసా, బోధన్, నిజామాబాద్, ఇతర ప్రాంతాలకు బస్సులు నడుస్తాయి. ఆదాయంలో మంచి రూటు అని ఆర్‌టిసి లో నందిపేట్ పేరు ఉంది. అందుకే ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే పోరాటానికి మంచి రోజులు రావాలని కోరుకుందాం...


## 'సింగరేణి'లోని 7 వేల మందికి పట్టాలు



గతంలో వైఎస్ఆర్ పాలనలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న 18 వేల మంది నిరుపేదలకు పట్టాలు మంజూరు చేశారని, అదేవిధంగా ప్రస్తుతం సింగరేణి స్థలాల్లో ఉంటున్న మరో 7 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరా రు. ఆదివారం డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌లు రామగుండం పర్యటనలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అధ్యక్షతన గోదావరిఖనిలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ, రామగుండంలో మరో తహసీల్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం మంజూరు చేయాలన్నారు.

వివరాలు మెయిన్‌లో...

# వరి నాట్లకు కూలీల కొరత...
## యుపి, బీహార్, కలకత్తా కూలీలే దిక్కు...



ప్రజాపక్షం / నందిపేట్ :పొలం పనులు చేయడానికి మండలంలో కూలీల కొరత ఏర్పడుతుంది. అందుకే యుపి, బీహార్, కలకత్తా కూలీలే దిక్కుగా మారింది. ఇంతకు ముందు వరినాట్లు వేసిన కూలీలు ఇప్పుడు బయటకు రాలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలతో పనులు మానుకుంటున్నారు. డాక్టర్ల సలహాలను పాటించడం ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. కొత్తగా పెళ్ళి అయిన కోడళ్లు చదువుకొని ఉండడంతో చాలా మంది బిడి పరిశ్రమ, ప్రయివేటు ఉద్యోగాలు, అల్లికలు, కుట్లు అలవాటు పడడంతో వ్యవసాయం కూలీ పని పట్ల శ్రద్ధ చూపడం లేదు. అందుకే రైతులు వేరే రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలే దిక్కు. బీహార్, ఉత్తరప్రదేశ్, కలకత్తా, నల్గొండ నుంచి కూలీలను తీసుకువచ్చి వరినాట్లు వేసుకుంటున్నారు. ఎకరం పొలం నాట్లు వేస్తే రూ. 4600 నుండి 4800 వరకు తీసుకుంటున్నారు. అందుకే కూలీల కొరత తీరుతుంది. వీరు లేకుంటే చాలా మంది రైతులు ఆందోళన చెందాల్సి వచ్చేది. కలుపునకు కలుపు నివారణ మందులు రైతులు పిచికారి చేస్తున్నారు. కోత సమయంలో కోత మెషిన్‌లు వాడుతున్నారు. అందుకే సమస్య అంతగా లేదు.

## కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో తెలంగాణ బంగారు తెలంగాణ అవుతదని అందరూ నిస్వార్థంగా పట్టం కట్టితే మన బతుకులు పెనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో బూర సరోజన గంగయ్య దంపతులు వందమంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కేకే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయనీ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీని కాదని కెసిఆర్ చెప్పిన మాయ మాటలు విని అధికారాన్ని కట్టబెడితే మన బతుకులు ఏమైనయో చూసామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క ఆశయాలు నెరవేరలేదని ఇంటికో ఉద్యోగం అని చెప్పి బురిడీ కొట్టి వారి ఇంటిలో నాలుగు ఉద్యోగాలు సంపాదించారని ఎద్దేవ చేశారు. 9 సంవత్సరాల నర పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతి నియంతృత్వ నిరంకుశ పాలన కొనసాగించారన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని మిగులు బడ్జెట్తో ఉన్న రాష్ట్రాన్ని దాదాపు 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో ఉన్న రాష్ట్రాన్ని మాట తప్పకుండా మడిమ తిప్పకుండా ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాముని వనిత, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, ఎల్లె లక్ష్మీనారాయణ, మడుపు శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలు రెట్టింపు ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి

**ప్రజాపక్షం/మల్లాపూర్:**క్రీడలు యువత అలవర్చుకోవడం ద్వారా వారిలో రెట్టింపు ఉత్సాహం పెంపొందిస్తుందని మొగిలిపేట గ్రామ సర్పంచ్ గోల్కొండ కళ రమేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మొగిలిపేట గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ వాలీబాల్ టోర్నీని ఏర్పాటు చేసి ప్రారంభించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు క్రీడలను అలవర్చుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని సూచించారు. అనంతరం క్రీడాకారులకు బ్యాట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండ వేణి,రాజేందర్, వార్డు సభ్యులు విజయ్, ప్రణయ్ రాజేష్, మునీందర్, సాయిలు, పద్మ, శారద,సోమరాజు ,కవితా రాజేందర్, నాగమణి దేవదాస్ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులున్నారు.

## ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/మల్లాపూర్:**మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్య పరమేశ్వరి ఆలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాగా ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి చింత కవిత ద్వితీయ బహుమతి కస్తూరి లాస్య, లకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సోమ అశ్విన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నూనె శ్రీనివాస్ ,కార్యదర్శి చింత శశిధర్, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కస్తూరి స్వప్న, కార్యదర్శి గాదె లిఖిత, కోశాధికారి పడిగెల ఆమని, సంఘ సభ్యులు రామ్ కిషన్ ,రాజన్న ,వెంకటేశ్వర్లు ,ఆంజనేయులు ,సంతోష్ ,రాంప్రసాద్ ,తదితరున్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళా మృతి

**ప్రజాపక్షం/మల్యాల:** విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికీ చెందిన కడువ లక్ష్మి (60) అనే మహిళా శని వారం సాయంత్రం నిర్మాణం లో ఉన్న తన కొత్త ఇంటికి వెళ్ళి బోర్ బావి నీ ఆన్ చేసే క్రమంలో ప్రమాద వశాత్తూ విద్యుత్ తీగలు తగల గానే షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు.లక్ష్మి కోసం తన కోడలు వెతకగా ఎక్కడ కనిపించ కపోయేసరికి,స్థానికులకు తెలియజేయ గా వారు నిర్మాణం లో ఉన్న లక్ష్మి ఇంటి పరిసరాల్లో వెతకగా అక్కడ ఆమె బోర్ బావి మీద పడి మృతి చెందినట్లు గుర్తించి,మృత దేహాన్ని పోస్ట్ మార్టం కు తరలించినట్లు సర్పంచ్ దారం ఆదిరెడ్డి తెలిపారు.పోస్ట్ మార్టం అనంతరం స్వగ్రామానికీ తరలించారు. మృతురాలి భర్త, కొడుకు దుబాయ్ నుండి రాగానే అంత్య క్రియలు నిర్వహించినట్లు వివరించారు.

# రజక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన మహోత్సవం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశములో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన కరీంనగర్ జిల్లాలో అనేక గ్రామాల్లో గెలిచిన 7 మంది సర్పంచులు, 5 ఉప సర్పంచులు, 80 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధులు సమావేశము ఉద్దేపించి రజకులు గ్రామాల్లో, మండలాలలో బాషా పరమైన సామాజిక, వివక్షతకు గురి కాబడి రాజకీయంగా మరియు ఆర్థికంగా వెనుకబాటును పొందుతున్నారు. ఇప్పుడు గెలుపొందిన వార్డు మెంబర్ల నుండి సర్పంచ్ ల వరకు రాజకుల సామాజిక గౌరవాన్ని పెంపొందించే విధంగా కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలల్లో, మునిసిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రజక బిడ్డలు పోటీ చేసి సట్టా చాటాలని కొరారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా పరిషత్ సీఈవో డి.శ్రీనివాస్, వుడ్ కమిషన్ మెంబర్ భారతి ఆల్ ఇండియా ధోబి సంఘం నేషనల్ కోఆర్డినేటర్ మల్లేష్ కుమార్, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, సర్పంచులు పొన్నాల సంపత్ దుబ్బాక రమేష్, రజిత రజక సంఘం రాష్ట్ర నాయకులు బసవరాజ్ శంకర్, గంగపల్లి వెంకటేశ్వర్లు, మైకల్ శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య, వనపర్తి శంకర్, కుమారస్వామి, పైడిపల్లి కొమురయ్య, సదానందం జుమ్మ, రవి, సిపిఐ నాయకురాలు లక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వారాంతపు సంత ప్రారంభించిన సర్పంచ్‌లు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామంలో కీర్తిశేషులు బూడిద లింగయ్య (లక్కారం లింగయ్య) స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఆదివారం అంగడి (వారాంతపు సంత) ను నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి శ్రీదేవి, పరిసర గ్రామలైన కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య, మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ చేతుల మీదుగా నాగారం గ్రామంలో వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల నూతన సర్పంచులు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పోతారం,మల్లేపల్లి, కన్నాల, నాగారం, గుంజపడుగు గ్రామాలకు అణువుగా నాగారం గ్రామంలో ఆదివారం అంగడి వారసంత ఏర్పాటు చేయడం ప్రజలందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఆదివారం రోజు జరిగే అంగడిని మంథని మండల పరిధి గ్రామాలైన ప్రజలు నాగారం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, మృతుడు బూడిద లింగయ్య వారసులు మంథని గౌరక్క, బూడిద శంకర్,బూడిద గట్టయ్య, బూడిద శ్రీకాంత్, వార్డు సభ్యులు బూడిద తిరుపతి, తోకల శైలజ, మచ్చ శంకరయ్య, నాయకులు బూడిద విష్ణువర్ధన్,మర్రి శీను, రేగళ్ల తిరుపతి,మాజీ వార్డు సభ్యురాలు దాసరి తార,కారోబార్ ఊరకొండ సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది.గడ్డం రాజయ్య, హమాలీ సంఘం నాయకులు మంథని రాజయ్య,ఉడుత పర్వతాలు యాదవ్, కూరగాయల దుకాణదారుల తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన విశ్వబ్రాహ్మణ సర్పంచ్,వార్డు సభ్యులను మండల విశ్వబ్రాహ్మణ సంఘం సన్మానించింది.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో ఆదివారం స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి తో పాటు మండల పరిధిలో విజయం సాధించిన విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు తీర్మాలాపూర్ గ్రామ సర్పంచ్ కాసా అంజలి గంగాధర్ ,వేములవాడ శ్రీనివాస్ లాస్య వార్డు సభ్యులు రంగదాముని పల్లె ,బోనాల రాజేంద్రప్రసాద్ లోత్తునూరు వార్డు సభ్యులను సంఘం అధ్యక్షులు పోలుకల రాజ గణేష్ మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటం బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,ప్రధాన కార్యదర్శి కరుణాకర్,భాస్కరాచారి ,భూమయ్య ,మండలాజి శ్రీనివాస్,నరసింహ చారి,చింతల సత్యం,వెంకటస్వామి,నిరంజన్,మల్లేశం సంఘ సభ్యులు, పాల్గొన్నారు .

## ఒసి జెఎసి సింహ గర్జనకు తరలిన నాయకులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఒసి జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్లో తలపెట్టిన చలో వరంగల్ ఓసిల సింహ గర్జన సభకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తరలి వెళ్లిన ఒసి జెఎసి నాయకులు .ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి అగ్రకులాలుగా ముద్ర వేసి ఆర్థికంగా అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయి అన్నారు .అగ్రవర్ణాల్లో కూడా ఆర్థికంగా కడు పేదరికం అనుభవించే కటిక పేదలు ఎంతోమంది ఉన్నారని ఆయన సందర్భంగా తెలిపారు.రాష్ట్రంలో అగ్రకుల సామాజిక వర్గాల పేద ప్రజల హక్కుల సాధన కోసం ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు తలను వెళుతున్నామని చెప్పారు .ఒసి జెఎసి సింహ గర్జన ముఖ్య డిమాండ్లు ఒసిఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జాతీయ రాష్ట్రస్థాయి కమిషన్ ఏర్పాటు ,ఒసి ఈడబ్ల్యూఎస్ జారికి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలని గారికి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలి .ఒసిఈడబ్ల్యూఎస్ విద్య ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి.ఓసి ఈడబ్ల్యూఎస్ బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి .ఓసి ఈడబ్ల్యూఎస్ జారీకి ఆదాయ పరిమితి 8 లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలి .ఒసిఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలి.ఒసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఒసిల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు గొల్లపల్లి మండలం నుంచి రాజకీయాలకతీతంగా ఓసి సామాజిక వర్గీయులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ప్రదర్శనశాల



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రం ఎల్ ఎం డి కాలనీ లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల భవనం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఫ్రీడమ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు గాజుల భగవాన్ నేత అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లో గాజుల భగవాన్ నేత మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలనుండి ఫ్రీడమ్ ఫైటర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం గా నిర్వహిస్తున్న పాఠశాలకు ప్రస్తుతం చెర్మెన్ గా వ్యవహారిస్తున్న మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు వారి జీవిత చరిత్ర తో పాటు భార్య భర్తల ఫోటోలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు తెరాల సత్యనారాయణ,పెద్దపల్లి జిల్లా వారసుల సంఘం అధ్యక్షులు బాలసాని వెంకటేశం, ఉపాధ్యక్షులు కాచే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాకర్ రెడ్డి 37 వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు బస్టాండ్ ఆవరణంలో ఆదివారం మాజీ సర్పంచ్ అమరుడు పోతుపెద్ది ప్రభాకర్ రెడ్డి 37వ వర్ధంతి వేడుకలను ప్రభాకర్ రెడ్డి సోదరుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడేడు బస్టాండ్ ఆవరణంలో ఉన్న ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ శ్రీ ప్రభాకర్ రెడ్డి సోదరుడు ఓడేడు సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ ప్రభాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం తను కృషి చేయడం జరుగుతుందని తమ కుటుంబం గ్రామ అభివృద్ధి కోసమే పనిచేయడం జరుగుతుందని గ్రామ ప్రజల కోసం తన అన్నయ్య అయిన ప్రభాకర్ రెడ్డి ప్రాణాల సైతం లెక్కచేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. తన అన్నయ్య ఆశయాల సాధన కోసం తమ కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఓరుగంటి శ్రీపతి,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,నరేడ్ల రమేష్,దాసరి దామోదర్,మహమ్మద్ కాజా,రత్న రాజేశ్వరి ఎల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి మహేందర్,బిఆర్ఎస్ నాయకులు రవీందర్ గౌడ్,ఎర్రవెల్లి పా పారావు,శ్రీపతి జగన్ గౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయంలో పుష్పాభిషేకం

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కనక సోమేశ్వర కొండపై వెలిసిన ఆలయంలో స్వామివారికి పుష్పాభిషేకం కార్యక్రమాన్ని శివదీక్షపరులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం శివ స్వాములు సోమేశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేసి పుష్పాభిషేక కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు తదితరులున్నారు.

## గాలంగుట్ట ఏర్పాట్ల పరిశీలన..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని రాచర్ల గొల్లపల్లి గాలంగుట్ట అంజనేయస్వామి గుడి వద్ద కమిటి సభ్యులతో ఏర్పాట్లను సర్పంచ్ కొండరమేష్‌గౌడ్ పరిశీలించారు.ఆదివారం హనుమాన్ కమిటి మెంబర్లతో కలిసి సమీక్షించారు.మాఘఅమవాస్య సమీపిస్తుండటంతో భక్తులకు సౌకర్యం తెలుసుకుని ఏర్పాట్లను పరిశీలన పటిష్టం చేస్తున్నారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెంజర్లదేవయ్య,దాసరిగణేష్,పాశందేవరెడ్డి,మర్రిశ్రీనివాస్‌రెడ్డి గ్రామస్థులు వెంటున్నారు.

## సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**ఇండయన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ శాఖ ఆద్వర్యంలో పట్టణంలోని ఐఎంఏ భవనంలో వైద్యులు కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సకినాలు, ఉప్పుడిపిండి, కుడుములు, తెలంగాణ పిండివంటలతో అలరించారు. హరిదాసు, డూడూ బసవన్న, చిన్నారులచే ఫ్యాన్సీ డ్రెస్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, సెక్రటరీ డా.ఎన్.మహేష్, కోశాధికారి డా.నీలిమ, ఇతర వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ తో పాటు ముత్తారం, కేషనపల్లి తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి మంథని అయ్యప్ప సన్నిధానం నుంచి పది మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని కేరళ రాష్ట్రంలోని శబరీ మల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరివెళ్లారు. గురు స్వాములు స్వాములకు ఇరుముడి కట్టారు. ఇరుముడి కార్యక్రమానికి తరవచిన స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## బహిరంగ సభకు తరలిన నాయకులు

**ప్రజాపక్షం/రామగుండం :** గోదావరిఖనిలో ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో డిప్యూటి సిఎం, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొనేందుకు రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజమౌళి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. స్థానిక సండే మార్కెట్ ఏరియాతోపాటు పలు కాలనీల నుంచి జనాలను సమీకరించి బహిరంగసభకు తీసుకెళ్లినట్లు రాజమౌళి తెలిపారు.

## బ్యాట్‌బాల్ బహుకరణ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని వెంకటాపురం గ్రామంలో యువకులు అడిగిన వెంటనే స్పందించి బీజేపి రాజన్నసిరిసిల్లా జిల్లాకార్యదర్శి పొన్నాలతిరుపతిరెడ్డి బ్యాట్‌బాల్ అందించారు.ఆదివారం రేణుక టెంపుల్ వద్ద యువకులను పిలిచి అన్నివిదాలుగా సహకరిస్తానని తమప్రోత్సాహం తప్పకుండా ఉంటానని హామిఇచ్చారు.

# పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**పిఆర్‌టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ఆద్వర్యంలో నూతన సంవత్సర వాల్ క్యాలెండర్‌ను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజ్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా నాయకులు నరహరి రాంరెడ్డి, చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, నరుకుల్ల శ్రీధర్, మండల ఆనందం, చిందం రమేష్, గొడిశాల మహేందర్, భూక్య ఉమాపతి, చొల్లూరి రామకృష్ణ, ప్రశాంత్ తదితరులున్నారు.

# అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలూకల రాజా గణేష్ ,అతిథులుగా పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా పోలుకల రాజ గణేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం చేస్తూ అంబేద్కర్ ను స్మరించుకోవడం చాలా గొప్ప విషయమని ఇందులో మేమందరం కూడా పాల్గొనందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ కృషి లేకపోతే మన బహుజనులు అందరం ఎక్కడ ఉండేవాళ్ళమొ తెలుసుకోవాలి అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి ,అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి అసమాన తలనే చీకటిని చీల్చి అనగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క అని అన్నారు.అంబేద్కర్ అంటే అందరికీ ధైర్యం ఈ రోజు మనం ఈ స్థాయిలో ఉన్నామంటే దానికి ముఖ్య కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని కొనియాడారు.ప్రతి భారతీయునికి కుల మత భేదం లేకుండా సమాజానికి సమాన హక్కులు కలిగించిన మహోన్నతుడు వారి ఆశయాలు చాలా గొప్పవి ప్రతి ఒక్కరు పాటించి సమాజంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో గాయత్రి మాత విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు బలభక్తుల కిషన్,శ్రీకోటి భూమయ్య,భాస్కరా చారి, మండలోజీ శ్రీనివాస్,నిరంజన్, వెంకటస్వామి చారి, మల్లేశం, రాజన్న, గోపి సంఘ సభ్యులు గ్రామస్తులు నక్క విజయ్,వేల్పుల రాజేష్, సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాది.. ఉపాధి మాది!



**ఖబడ్దార్ అంటున్న 'ఎల్లంపల్లి' నిర్వాసితులు* ఉచిత ఇసుక రవాణాకు వ్యతిరేకంగా కుట్రలు**

**ప్రజాపక్షం/అంతర్గాం :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం తాము పంట పొలాలు, చేన్లు, ఇండ్లు, గ్రామాలను త్యాగం చేశామని, అన్నింటా ఉపాధి కోల్పోయి ఉన్నామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక రవాణాతో తమ బతుకులు నేడు బాగుపడ్తున్నాయని, దీనిపై అనవసరంగా అక్రమ ఇసుక రవాణా అంటూ తమను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మూర్మూర్‌లో ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాలైన మూర్మూర్, ఎల్లంపల్లి భూనిర్వాసితులు సమావేశమయ్యారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువన గోదావరినదిలో ఉన్న ఇసుక మాది అని, ఉపాధి కూడ మాదేనని, ఎవరైన అడ్డుకుంటే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. గత బీఆర్‌ఎస్ పాలనలోనే ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా కొనసాగిందన్నారు. గ్రామాల్లోని చాలా మంది నిరుద్యోగులు, యువత ట్రాక్టర్లను కొనుగోలు చేసి ఉచిత ఇసుక రవాణాతో ఉపాధి పొందుతున్నారని, వారి కుటుంబాలు నేడు సంతోషంగా ఉన్నాయన్నారు. రాజకీయ స్వార్థాల కోసం ఇసుక అక్రమ రవాణా అంటూ తమ పొట్ట కొట్టే పనులు చేపట్టవద్దన్నారు. తమపై చేస్తున్న ఆరోపణలను బీఆర్‌ఎస్ నాయకులు మానుకోకపోతే వారి ఇండ్ల ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెండు గ్రామాల ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు,ట్రాక్టర్‌యాజమానులు,డ్రైవర్లు,కూలీలు పాల్గొన్నా రు.

## గౌడ సర్పంచుల, ఉప సర్పంచ్‌ల ఆత్మీయ సత్కారం

### గోప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుడు అమరేందర్ గౌడ్ లక్ష్మీ నారాయణ గౌడ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులకు ఉపసర్పంచులకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం రేణుక ఎల్లమ్మ ఏసీ ఫంక్షన్ హాల్ మొదటి బైపాస్ ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఆత్మీయ సత్కారం నిర్వహించబడునని గోప జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీ నారాయణ గౌడ్ లు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సత్కారానికి ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, విశిష్ట అతిథులుగా గోప రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ లు హాజరవుతారని ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ గౌడ సర్పంచుల ఆత్మీయ సత్కారాన్ని గోప జిల్లా కార్యవర్గం మరియు అన్ని మండలాల కార్యవర్గం, సభ్యులు గౌడ సంక్షేమ సంఘం జిల్లా, అన్ని మండలాల కార్యవర్గం గౌడ కుల బంధువులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మనాలి ఠాకూర్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణీ, మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు కుర్ర కృష్ణవేణి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. స్థానిక శ్రీనూకాంబిక అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతుల పేరిటా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెంద్రు హన్మాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, ప్రచార కార్యదర్శి జూల లింగయ్య, అంతర్గాం టిటిఎస్ పట్టణ అధ్యక్షుడు ఒల్లెపు స్వామి, గోలివాడ సమ్మక్క, సారాలమ్మ జాతర కమిటి ఛైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్‌యాదవ్, మాజీ సర్పంచి చింతల ప్రసన్న, నాయకులు బానాల స్వామి, కుర్ర శ్రీనివాస్, జి.నాగరాజు, బోడకుంట సంతోష్‌లు పాల్గొన్నారు.

**అంతర్గాంలో :** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణీ, మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ పుట్టినరోజు వేడుకలను స్థానిక మహిళలు, సర్పంచులు వేర్వేరుగా ఆదివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టిటిఎస్ అంతర్గాం, ఎల్లంపల్లి సర్పంచులు అంబోతు రవికుమార్, ఆరుముళ్ల మాధవిమల్లేష్, ఉప సర్పంచి ఉష, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**పాలకుర్తి లో:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణీ, మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఎమ్మెల్యే దంపతులు మరింత మెరుగైన పాలనను రామగుండం నియోజకవర్గం ప్రజలకు అందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచి మల్క రామస్వామి, ఉప సర్పంచి చాంద్‌పాషా, కాంగ్రెస్ నాయకులు మేకల గంగమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో వడ్డెర సంఘ సభ్యులు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకల ను ఆదివారము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డెర కాలనీలో ఉన్న ఓడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనాటి సాయుధ పోరాటంలో ఓడ్డే ఓబన్న సైనిక అధ్యక్షుడిగా ఉంటూ బ్రిటిష్ వారికి ఎదురుగా నిలబడి విరోచితంగా పోరాడిన ఆయన పోరాట పటిమను పలువురు గుర్తు చేసుకున్నారు. అనంతరం వడ్డెర సంఘ సభ్యులు గ్రామానికి చెందిన బురం సంజీవ్ ఇటీవల డాక్టరేట్ అందుకోగా ఆయనను వడ్డెర కులస్తులు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వడ్డెఓబన్న త్యాగం వెలకట్టలేనిది..

**ఎల్లారెడ్డిపేటలో:**వడ్డెఓబన్న వడ్డెర జాతికి సేవలు వెలకట్టలేనివని రాజన్న బీఆర్‌ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య,సర్పంచుల ఫోరం అద్యక్షులు నర్సయ్య అన్నారు.ఆదివారం 219 వ జయంతి మండల వడ్డెర అద్యక్షులు శివరాత్రి లక్ష్మ ణ్ అద్వర్యంలో జరిపారు.ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు.ఓబన్నవిగ్రహానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.బ్రిటిష్‌పాలన వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి ఆయన అన్నారు,కార్యక్రమంలో జిల్లా రెడ్డిసంఘం అద్యక్షులు గుండారపుకృష్ణారెడ్డి.ఏఎంసీ చైర్మెన్ సబేరాబేగంగౌస్,సద్దిలక్ష్మారెడ్డి,వడ్డెరసంఘం మండల కార్యదర్శి రాజెందర్,రవి,వర్సకృష్ణ,ఎలుగందులనర్సింహులు,కానపురంలక్ష్మ ణ్మాదిగ,బండారి బాల్రెడ్డి,గంట బుచ్చాగౌడ్,శివ రాత్రిఎ ల్లయ్య,మాలోతుసాయికిరణ్‌నాయక్,సుధాకర్,రాజ్‌కుమార్ ఉన్నారు.

## గంగమ్మ గుడికి అనుమతినివ్వండి

### పాలకవర్గంకు వినతిని అందించిన గంగపుత్రులు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండల కేంద్రంలో పల్లెప్రకృతి నిర్మించకముందే గంగమ్మతల్లి ఉన్నదని గ్రామదేవత అయిన గంగమ్మగుడి నిర్మాణానికి అనుమతినివ్వాలని ఎల్లారెడ్డిపేట పాలకవర్గం సర్పంచ్‌కు,ఉపసర్పంచ్‌కు వినతిపత్రాన్ని అందించారు.గుడినిర్మాణం చేసుకుంటామని గంగపుత్రులు ఆదివారం సర్పంచ్ ఎలుగందుల నర్సయ్య మొరపెట్టుకున్నారు.పాలకవర్గం చొరవతీసుకుని గుడి కట్టుకోవడానికి అనుమతినివ్వాలని కోరారు.గ్రామస్థులు పూజలు కూడ చేస్తారని అమ్మవారికి ఆటంకం కలిగించొద్దని తాతలకాలం నుండి కొలుస్తున్నమని అన్నారు.కార్యక్రమంలో అద్యక్షులు పెంటం పద్మయ్య,ఉపాధ్యక్షులు దేవయ్య,నర్సయ్య,మైసయ్య,దేవయ్య,బాల నర్సయ్య,సుధాకర్,మానుకోల సుధాకర్,పెంటంశ్రీను,మల్లయ్య, లక్ష్మ ణ్,నర్సయ్య తదీతరులున్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆదివారం కలెక్టరేట్ లో నీ సమావేశ మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. భాగంగా అధికారులు ,సంఘ నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు.పలువురు మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు.వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు,కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు .ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు.ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు.ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు.ఆర్డీవో రత్నకళ్యాణి,శ్రీనివాస్,వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్ర భాకర్,సంఘ నాయకులు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**కుంటాల :** వడ్డే ఓబన్న జీవితం,స్వాతంత్ర పోరాటంలో చేసిన త్యాగం,ధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని ఆయన ధైర్యం,నిస్వార్థత,దేశభక్తి నేటితరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని పేర్కొన్నారు.ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను



గుర్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జుట్టు లక్ష్మ ణ్,జుట్టు మహేందర్,పడకంటి దత్తు,సబ్బిడి గజేందర్,పంచాయతీ కార్యదర్శి రాజా బాపు,వార్డు సభ్యులు,పత్రిక విలేకరులు,వడ్డెర సంఘం నాయకులు కుంటల్ వాడ్ నగేష్,వేముల ప్రభాకర్,కుంటల్ వాడ్ రాజు,కుంచె పు గణపతి,వడ్డెర సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరగొండ మండల కేంద్రంలో..

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/నేరడిగొండ :** వడియారాజుల సేవ సమితి ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో మొదటి తరం స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న,219వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జ.రిగింది.వడియారాజుల సంఘం ఆధ్యక్షుడు బొంతుకుల శ్రీను,అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జెండను ఆవిష్కరించారు.అయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న,స్ఫూర్తితో వడియారాజులు ముందుకు వెళ్లాలని అన్నారు.సంఘ ఉపాధ్యక్షుడు బోదాస్ శంకర్,సభ్యులు కుంచపు గోవింద్ ,పల్లపు సిన్నయ్య,గోగుల రాజశేఖర్,బోదాస్ నాంపల్లి,బోదాస్ చిన్న నర్సింటు,శివరాత్రి నర్సింలు,సెల్ల నర్సయ్య,బోదాస్ నరేష్,శివరాత్రి,పోశెట్టి,శివరాత్రి, సురేష్,శివరాత్రి లింగయ్య,సెల్ల మల్లేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుంటుబానికి పరామర్శ



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని వన్నెల్(బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆర్మూర్ రాజు వారి నాన్న భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

### ఎస్ఐ రాహుల్ గైక్వాడ్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** సంక్రాంతి పండుగ సంధర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ హెచ్చరించారు.ఆదివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పలు కిరాణం షాపులతో పాటు పతంగులు షాపులలో ఎస్సై తనిఖీ చేపట్టారు.ఎస్సై మాట్లాడుతూ ప్రమాదకర చైనా మాంజాలతో పర్యావరణ విపత్తుతో పాటు మనుషులకు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.నిషేధిత చైనా మాంజా లను విక్రయించే వ్యాపారస్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**తానూర్ :** సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలకు కారణం అవుతున్న చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని షేక్ జుబేర్ హెచ్చరించారు.పోలీసు బృందంతో ఆదివారం పతంగులు విక్రయించే దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.చైనా మాంజ వాడడం వల్ల ప్రజలకు పక్షులకు వాహనదారులకు,ప్రాణ పాయం,కలవడంతో పాటు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇది పూర్తిగా నిషేధించబడిందని ఎవరైనా చైనా మాంజా,విక్రయింస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ప్రజలు కేవలం కాటన్ దారాలనే వాడి సురక్షితంగా పండగ జరుపుకోవాలని ఆయన కోరారు.



## పద్మశాలి నూతన కార్యవర్గం ఏర్పాటు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని కాల్వ గ్రామంలో పద్మశాలి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.అధ్యక్షుడిగా గట్టు నరసయ్య,క్యాషియర్లుగా అంగూర్ మహేందర్,గోగుర్ల నవీన్ లతో పది మంది క్రియాశీల సభ్యులను ఏర్పాటు చేశారు.అనంతరం ఇటీవల నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ వాడు మెంబర్ సభ్యులను సత్కరించారు.నర్సయ్య మాట్లాడుతూ పద్మశాల ఐక్యతకు,అభివృద్ధికి పాటుపడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్,ఉప సర్పంచ్ హరికృష్ణ,మాజీ సర్పంచ్‌లు నర్సారెడ్డి,శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్యాగరి సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని సన్మానించిన ధర్మపురి సంజయ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్‌ను మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు, మాజీ మేయర ధర్మపురి సంజయ్ ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యుల సన్మాన మహోత్సవంలో పాల్గొని మున్నూరుకాపు చెందిన పంచరెడ్డి శ్రీకాంత్‌ను సన్మానించ్చారు.తాహెర్‌బిన్ హందాన్, ఆకుల లలిత, ధర్మపురి సురేందర్, రమేష్, రవి, భూమేష్, హరికృష్ణ, హేమంత్ పాల్గొన్నారు

# నిర్మల్ పట్టణంలో విస్తృత పర్యటన

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.పట్టణంలోని నాయుడువాడ,రాంరావ్ బాగ్,బంగల్పేటత్,బంగల్ పేట్,బోయివాడ,వెంకటాద్రిపేట్,బెస్తవార్ పేట్,కాల్వగడ్డ,గాంధీచౌక్,కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,సీనియర్ నాయకులు



రావుల రాంనాథ్,పట్టణ అధ్యక్షుడు,పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు డ్రాయింగ్,టైలరింగ్ పరీక్షకు 361మంది హాజరు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని జరుగుతున్న డ్రాయింగ్,టైలరింగ్ సాంకేతిక పరీక్షకు రెండవ రోజైన ఆదివారం రోజున 361 మంది హాజరైనట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు.మూడు విభాగాలలో మొత్తం 455 మంది విద్యార్థులకు గాను ఉదయం 361 మంది,పగలు 416 మంది విద్యార్థులు కు గాను 325 మంది హాజరైనట్టు వెల్లడించారు.ఉదయం జరిగిన డ్రాయింగ్ హయ్యర్ లో 130 మంది గాను 114 మంది,లోయర్ డ్రాయింగ్ లో 286 మంది గాను 211 మంది,టైలరింగ్ హయ్యర్ లో 39 మందికి గాను 36 మంది,హాజరైనట్లు పేర్కొన్నారు.అలాగే సాయంత్రం జరిగిన డ్రాయింగ్ లోయర్ లో 286 మందికి గాను 251 మంది,డ్రాయింగ్ హయ్యర్ లో 130 మందికి గాను 114 మంది హాజరయ్యారని తెలియజేశారు.

## మురికి కాలువలు తీశారు.. మట్టి కుప్పలు మరిచారు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో చాలా గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు మురికి కాలువలు పనిమనుషులను పెట్టి తీయించారు. కానీ వాటిని ఎత్తి పోయడం మరిచారు. ఇంకా గ్రామ పంచాయతీకి డబ్బులు రాలేవు. ఖర్చులు చేయడానికి గ్రామ కార్యదర్శులు సాహసం చేయడం లేదు. అందుకే సర్పంచ్‌లకు అంతుచిక్కడం లేదు. రోడ్డుకు ఇరువైపులా మురికి కుప్పలు ఉండడంతో బండ్లు, కార్లు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. సర్పంచ్‌లారా మీరైనా ఈ సమస్యని పట్టించుకోండి అంటు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.. చూద్దాం.

## లోలం ప్రీమియర్ లీగ్(ఎల్.పి.ఎల్) సీజన్-3ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామంలో లోలం ప్రీమియర్ లీగ్( ఎల్.పి.ఎల్) సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.ఈ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభమైంది.ఈ క్రీడా పోటీలను గ్రామ సర్పంచ్ సుర శ్రీలత సాయన్న ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడానికి ఇటువంటి లీగ్‌లు ఎంతో ఉపయోగపడతాయని,క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ







ఉపసర్పంచ్ బండారు ముత్యం,వార్డు హుస్సేన్ సభ్యులు, వివిధ జట్ల కెప్టెన్లు,గ్రామ ప్రజలు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## మామడ మండల కారోబార్ల సంఘం ఎన్నిక

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండల కారొబార్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా ముదసిర్ హుస్సేన్,ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్,శ్రావణ్ కుమార్ ఎంపికయ్యారు.ఉపాధ్యక్షుడిగారవీందర్,రమణ,కోశాధికారిగా సురేందర్ బాధ్యతలు చేపట్టారు.సలహాదారులుగా లక్ష్మ ణ్, విద్యాసాగర్ వ్యవహరిస్తారని సంఘం తెలిపింది.కారోబార్ల సమస్యల పరిష్కారానికి,వారి సంక్షేమానికి కొత్త కార్యవర్గం కృషి చేస్తుందన్నారు.



## సద్గురు త్యాగరాజు స్వామి దివ్య ఆరాధనోత్సవం



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని శ్రీరామ మందిరం శక్కర్ నగర్‌లో సద్గురు త్యాగరాజ స్వామి దివ్య ఆరాధనోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ గౌరీ శంకర శాస్త్ర తమ్ముళ్ల, కుటుం సభ్యులందరూ కలిసి నిర్వహించారు. వందమందిని సంగీత విద్వాంసులుగా తయారు చేయాలనీ ఉత్సవ కమిటీ ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వహకులు తెలిపారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన సంగీత విద్వాంసులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంగీతం నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ మేరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌరీ శంకర శాస్త్రీ, ఆలయ కమిటీ ఛైర్మన్ రవి కిరణ్ ప్రవీణ్ గుప్తా సుబ్రహ్మణ్య దీక్షలు స్వప్న రాణి నరేష్ రావు, గౌరీ శంకర శాస్త్రి ప్రతాప్ ఉదయ శ్రీ శ్రీనివాస్, గంధం శంకర్, సంగీత విద్వాంసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/బోధన్:** వర్ని మండలం కూనీపూర్ గ్రామానికి చెందిన గిరి శంకర్‌కు వచ్చిన సీఎం సహాయ నిధి రూ. 40వేల చెక్కును కాంగ్రెస్ నాయులు, పీసీసీ డెలిగేట్ డా.కూనీపూర్ రాజారెడ్డి ఆదివారం అందచేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిల సహాకారంతో సీఎం సహాయ నిధి వచ్చిందన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గిరి, సాయిలు, శివ కుమార్, గిరి లక్ష్మ ణ్, అంజిరెడ్డి, మొగులయ్య, లింగా రెడ్డి, సాయిలు, మేస్త్రీ బస్వయ్య, కళావతి, గిరి సావిత్రి, కవిత, లలిత, లక్ష్మి, భారతి, నిర్మల పాల్గొన్నారు.

## నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పోతున్న ఆర్టీసీ బస్సులు

### స్పందించని హైదరాబాద్ 2డిపో మేనేజర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జ్ లపై బస్సులు వెళ్తున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హైదరాబాద్ 2 డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఐకమత్యంతో మున్నూరుకాపు సత్తా చాటుదాం

### మాజీ మేయర్, మున్నూరుకాపు జిల్లా సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజీయ్




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఐకమత్యంతో ఉండి మున్నూరుకాపులా సత్తా చాటుదామని మాజీ మేయర్, మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజీయ్ అన్నారు. ఆదివారం మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన మహోత్సవం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘం నిర్వహించగా బైక్‌ర్యాలీ నిర్వహించి గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులనుద్దేశించి సంజయ్ మాట్లాడారు. మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని, ఏ కష్టమచ్చినా జిల్లా కేంద్రంలో నేనున్నానని మరిచి పోవద్దన్నారు. రాజకీయంగా ఎదుగుదలకు నా వంతు సహాయ సహకారాలందిస్తానని హామీనిచ్చారు. ఇక్కడ సింహాలున్నాయని, ఏ విషయంలోనైనా అండగా ఉంటానన్నారు. జిల్లాలో 450 పైచిలుకు సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలువటం గొప్ప విషయమని, ఇంతమందిని ఒకే వేదికపై సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, ధర్మపురి సురేందర్, మాజీ మేయర్ ఆకుల సుజాత, రామ్మూర్తి గంగాధర్, చిన్నరాజేశ్వర్, బలరాం, శ్రీశైలం, రాజశేఖర్, రవీందర్, పోతన్న, సాయిలు, రాజు, ఆంజనేయులు సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌రహిత సమాజాన్ని మేలుకొల్పాలని సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** డ్రగ్స్ రహిత సమాజాన్ని మేలుకొల్పాలని కోరుతూ నాయకుడు సంతోష్ ఫౌండేషన్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఆదివారం యువకుల అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ పాల్ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని మేల్కొల్పాలని, దానికి యువకులు తోడ్పడాలని, ఏదైనా సమాచారం తెలిస్తే తమకు తెలుపాలన్నారు. అనంతరం నాయకుడు సంతోష్ ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇది యువతను చెడు మార్గంలో నడిపించే తీవ్రమైన సమస్య దీంతో శరీరానికి హానీ జరుగుతుంది మండలంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి తన వంతు కృషి తప్పక చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పోలీసు శాఖ ఎఎస్సై గంగారాం, సిబ్బంది బ్రహ్మ, సాయి, గ్రామస్తులు శ్రావణ్, నర్సయ్య, రాకేష్, సంజీవ్ పాల్గొన్నారు.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన బోధన్ కరాటే విద్యార్థులు



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ కరాటే విద్యార్థులు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డును సాధించారు. హైదరాబాద్ నగరంలో 23 నవంబర్‌లో ఏర్పాటు చేసిన 30మినిట్స్ కిక్స్ కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ సలాం దగ్గర ట్రైనీ విద్యార్థులు 13మంది కిక్స్ కార్యక్రమంలో పాల్గొని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం బోధన్ పట్టణంలో లిమ్కా సర్టిఫికెట్, మెడల్‌ను ప్రధానం చేశారు. ము ఖ్య అతిథిగా బోధన్ పట్టణ న్యాయవాది కళ్యాణి పాల్గొన్నారు. కరాటే విద్యార్థులకు మాస్టర్ సలాం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. బోధన్ కరాటే విద్యార్థులు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జపాన్ యుద్ధకల కరాటేను భారతదేశంలో పరిచయం చేస్తూ విద్యార్థులకు నేర్పించడం అభినందనీయమని ఈ స్పూర్తితో విద్యార్థుల్లో మరింత నైపుణ్యం శారీరక శక్తి పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. తమ విద్యార్థులు కరాటే 30మినిట్స్ కిడ్స్‌లో 855460కిక్స్ కొట్టి రాష్ట్ర స్థాయిలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల్లో మరింత నైపుణ్యత వెలికి తీసేందుకు కృషి చేస్తానన్నారు.

## కామ్రేడ్ శావులం సాయిలు ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** కామ్రేడ్ శావులం సాయిలు ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రజాపంథా నాయకులు అన్నారు. ఆదివారం రెంజల్ మండలం బోర్గం గ్రామంలో శావులం సాయిలు వర్ధంతి సభను నిర్వహించారు. ఈ మేరకు ప్రజాపంథా నాయకులు మాట్లాడుతూ.. శావులం సాయిలు బోధన్ డివిజన్ ప్రాంత ఆనాటి ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం జోనల్ కమిటీ కార్యదర్శిగా, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంతా ఎడపల్లి సబ్ డివిజన్ కమిటీ సభ్యులుగా చాలా చురుకగా పని చేశారన్నారు. కామ్రేడ్ సాయిలును 1996లో అర్ధరాత్రి చాల్చి చంపారని, పిరికితనంతో వ్యక్తులను చంపడం ద్వారా ప్రజాపంథాను నిర్మూలించాలని పగటి కళలు కన్నారన్నారు. శావులం సాయిలు దైర్యశీలి అని, ఆయన మరణం నేటి విప్లవ శ్రేణులకు స్పూర్తిదాయకమన్నారు. పార్వతి రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డెన్న, మిద్దె పెద్దులు, గోపాల్, సాకలి సాయిలు, నాగుల లక్ష్మ ణ్, ఎర్రన్న, కూరగాయల పోశెట్టితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల మున్నూరు కాపు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను, వార్డు సభ్యులను ఆదివారం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ సన్మానించారు. నందిపేట్ సర్పంచ్ లింగం, ఉపసర్పంచ్ రాంచందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

### సర్పంచి పురమల్ల వినోద్ కుమార్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఏఆర్పీ క్యాంపు సర్పంచి పురమల్ల వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఎడపల్లి ఆదివారం ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంపు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సర్పంచి వినోద్ కుమార్ విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులను సర్పంచి పరిశీలించి, తాగునీటి సమస్యను తీర్చేందుకు కొత్త బోరు ను వేయించారు. అనంతరం వైకుంఠదామంలో వాటర్ ట్యాంక్ పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, గ్రామంలోని పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి, వాటికి మరమ్మతులు చేయించారు. అనంతరం ఎస్సీ కాలనీలలో వీధి దీపాలు పెట్టాలంటే ఎలోసీ ఇచ్చే వారు కాదని, దీని కోసం ఎబీ స్విచ్‌లను ఏర్పాటు చేయించారు. ఆయన వెంట వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## పేదల కోసం సాయిలు అనేక పోరాటాలు చేశారు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** పేదల కోసం శావలం సాయిలు అనేక పోరాటాలు చేశారని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ అన్నారు. ఆదివారం ఎడపల్లి మండలం మంగళ్‌పహాడ్ గ్రామంలో శావలం సాయిలు 30వ వర్ధంతిని నిర్వహించి, ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కొత్తవారికి వృద్ధప్య పింఛన్ ఇవ్వాలని బోదన్ షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఉపసంహరించుకొని ఫ్యాటీని పునర్నిర్మానం చేయాలని, అకాల వర్షాలతో అనేక పంటలు డివిజన్ పరిధిలో సోయా, పత్తి, వరి పంటలు నష్టం జరిగినా ఇప్పటికీ పరిహారం చెల్లించలేదని, ఈ సమస్యపై ముందుకు తీసుకపోతామని గంగాధర్ అన్నారు.అఖిల భారత ఐక్య రైతు సంఘం బోధన్ డివిజన్ నాయకులు రవి, సుల్తాన్ సాయిలు, శ్రీపతి మల్లేష్, హన్మండ్లు, సుదర్శన్, కొంద్ర లక్ష్మ ణ్, వైద్యనాథ్, అక్షయ్ కుమార్, డి.నరేందర్, ఎల్.గంగాధర్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహా ఏర్పాటుకు కొత్త కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద కొత్త విగ్రహా ఏర్పాటుకు కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా శంకర్ చారి, ఉపాధ్యక్షులుగా ఇంద్రవతి బాలు, ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్ రెడ్డి, కోశాధికారిగా రఘు, మీసాల ముఖ్య సలహాదారులు గంగ ప్రసాద్, దండి శంకర్, సదానంద్, దేవర్ల శ్రీనివాస్, ఐరెండ్ల నవీన్, ఊరడి ప్రదీప్, సభ్యులు శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, నిశాంత్, రాకేష్, వడ్ల నరేష్, మార సాయి తేజ, సాంబ, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులను తొలగించాలని విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు

## విద్యార్థులకు న్యాయం చేయాలని వేడుకుంటున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** మండల కేంద్రం లోని శ్రీ దత్త సాయి వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి అతి సమీపంలో ఉన్నందున చదువుకునే విద్యార్థులు రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళ విద్యార్థులు రోడ్డుపై నడవాలంటే భయపడుతున్నారని మందుబాబులు మద్యాన్ని సేవించి విద్యార్థులపై పడుతున్నారని పలువురు పేర్కొన్నారు. మయపాలన పాటించకుండా వైన్ షాపును ఉదయం ముందుగానే ఓపెన్ చేస్తున్నారని, రాత్రి పది దాటిన తర్వాత వైన్ షాపు బంద్ చేస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ ఉన్నదని అర్థమవుతుందన్నారు. పర్మిట్ రూములలో తినుబండారాలను అధిక రేటులకు అమ్ముతూ మందుబాబుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని పరిమిట్ రూములు బార్లను అన్నారు. ఇట్టి విషయాన్ని పై ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైన్ షాప్ యజమానులపై వెంటనే తగు చర్యలు తీసుకొని అక్కడి నుండి వైన్ షాపును తొలగించి వేరే స్థలంలో పెట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. లేనియెడల వైన్ షాప్ ముందర మహిళల చేత ధర్నా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.




# సమరయోధుడు ఓబన్న జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో వడ్డె రాజుల ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి వీరుడు శ్రీవడ్డె ఓబన్న 219 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి, గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, దొంతిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, కుంటి శ్రీనివాస్, కుంట నర్సింగ్, వడ్డెరి సహదేవ్, వడ్డెరి ప్రసాద్, వడ్డెరి యాదగిరి, వడ్డెరి మహేశ్, వడ్డెరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడుప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** ఈ నెల 12వ తేది (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనులు , ఇతర ముఖ్యమైన అదికారిక కార్యకలాపాలలో జిల్లా స్థాయి అదికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో ఈ నెల 12 నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పోతున్న ఆర్టీసీ బస్సులు

## స్పందించని హైదరాబాద్ 2 డిపో మేనేజర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జ్ లపై బస్సులు వెళ్తున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హైదరాబాద్ 2 డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడుపుతుండడంతో ఈ పథకాన్ని మహిళలు ఉపయోగించుకుంటున్నారు. ఐబి చౌరస్తా నుండి వట్టిపల్లి, రేగొడ్, తో పాటు అల్లాదుర్గం మండలం నుండి




ఆయా గ్రామాల ప్రజలు ఈ చౌరస్తా నుండి ప్రయాణిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఐబి చౌరస్తాలో బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్తుండడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ 1 హైదరాబాద్, డిపో2 మేజర్ కు వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం విడ్డూరం ఆర్టీసీ ఎండి స్పందించి ఫ్లైఓవర్ నుండి వెళ్లకుండా ఐబి చౌరస్తా సర్వీస్ రోడ్ల నుండి వెళ్లేలా చూడాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.

# చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు ఎమ్‌డిఆర్ పౌండేషన్ కో ఫౌండర్ మాద్రి వృథ్వీరాజ్ పాల్గొని షాప్ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వృథ్వీరాజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాది దిశగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి వ్యాపారాలు ప్రాంత అభివృద్ధికి తోడ్పడడమే కాకుండా ఉపాది అవకాశాలను కూడా పెంచుతాయని తెలిపారు. వ్యాపారంలో నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించాలని యజమానికి సూచించారు. చంటీస్ చికెన్ షాప్ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన పటాన్‌చెరు తహసీల్దార్



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల తహసీల్దారుగా బదిలీపై వచ్చిన హరిబాబు శనివారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# రూ. 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి

## తాత స్ఫూర్తితో సేవా కార్యక్రమాల కొనసాగింపు



**ప్రజాపక్షం/గజ్వేల్:** రూ.లక్షల వేతనం వదులుకొని రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తూ... తాత, తండ్రి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్న యువ నేత ఎన్సీ సంతోష్ గుప్త వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అరంగేట్రం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గత దశాబ్ద కాలంగా గజ్వేల్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఒక సంస్థ ద్వారా సేవలందిస్తూ వస్తుండగా, తాత దివంగత రాజయ్య గుప్త, తండ్రి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు ఎన్నికల బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. పదవులు అధికారం కోసం కాకుండా బాధ్యతగా భావించే తమ కుటుంబ లక్ష్యం పేదల సంక్షేమమని స్పష్టం చేశారు. ఇప్పటికే యువతలో మంచి క్రేజీ ఉన్న సంతోష్ గుప్త గజ్వేల్ ప్రజలకు చిరపరిచితుడు కాగా, పేదల కష్టసుఖాలు, శుభ, అశుభ కార్యాలలో తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మన్ననలు, ప్రేమానురాగాలు పొందుతున్న ఆయనకు చక్కటి భవిష్యత్తు ఉందని పలువురు స్పష్టం చేస్తుండగా, ఇప్పటికే గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వార్డులపై అవగాహన ఉన్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో తన తండ్రి రాజమౌళి గుప్తకు సంపూర్ణ సహకారం అందిస్తూ వార్డులలో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారంలో ముందుండగా, వ్యక్తిగత పథకాలను వర్తింపజేసి పేదలకు చేరువైనట్లు సంతోష్ గుప్త పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ సమగ్రాభివృద్ధి కోసం రూ. 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి వస్తున్నట్లు వివరించారు.

# నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన గ్రామ సర్పంచ్



**ప్రజాపక్షం/సదాశివపేట:** సదాశివపేట మండలం ముబారక్ పూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ముబారక్ పూర్ గ్రామ సర్పంచ్ గ్రామస్తులతో కలసి వినతి పత్రం అందజేశారు. మంజీరా నది గ్రామానికి దగ్గరలో ఉన్న త్రాగడానికి నీళ్లు మాత్రం అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో డ్రైనేజ్ రోడ్లు , మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందన్నారు.

బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య

# శక్తిపీఠంలో జడ్జి పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీబగలాముఖి శక్తిపీఠంలో ఆదివారం నర్సాపూర్ కోర్టు జడ్జి హేమలత ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి శక్తిపీఠం వ్యవస్థాపకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి శక్తిపీఠం వైశిష్ట్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ఉన్నారు.

# నాలుగు మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలి

## మెదక్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా మెదక్ జిల్లాలో ఉన్న మెదక్,



నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రి తమకు సూచించినట్లు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల వ్యాహం పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమతో చర్చించినట్లు తెలిపారు.

# అర్ఇటిక్యాల వైభవంగా శాంతప్ప మహారాజ్ ఆరాధన ఉత్సవాలు

**ప్రజాపక్షం/రేగోడ్:** మండలం కేంద్రంలో శ్రీశ్రీ శాంతప్ప మహారాజు గారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది ప్రత్యేక పూజలు భజన నిర్వహించడం జరిగింది బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మాట్లాడుతూ స్త్రీలు సాంప్రదాయ పరంగా బొట్టు గాజులు ధరించుకొని ఉండాలని అన్నారు మహాకౌలాస్ పీఠాధిపతి మల్లికార్జున శివచార్య మహాస్వామి మల్లన్న గుట్ట మహారాజ్ బసవలింగ అవధూత మహారాజ్ దుద్యాల సర్వేశ్వరపురం మహారాజ్ అంబికా శివయోగి స్వాచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.